ప్రజాశక్తి

మంగళవారం 14 మే 2024 | 8 పేజీలు

కర్నూలు

నంద్యాల

పోలింగ్ ప్రశాంతం

- అక్కడక్కడ చెదురుమదురు ఘటనలు
- కర్నూలు, నంద్యాల జిల్లాల్లో రాత్రయినా కొనసాగిన పోలింగ్

కర్నూలు నగరంలోని వీకర్ సెక్షన్ కాలనీలోని పోలింగ్ కేంద్రం ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరిన ఓటర్లు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి/విలేకరులు

ఉమ్మడి కర్నూలు జిల్లాలోని రెండు పార్లమెంట్, 14 అసెంబ్లీ స్థానాలకు సోమవారం నిర్వహించిన పోలింగ్ ప్రశాంతంగా సాగింది. అక్కడక్కడ చెదురు మదురు ఘటనలు చోటు చేసుకున్నాయి. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. సాయంత్రం 6 గంటల వరకూ పోలింగ్ నిర్వహించాల్సి ఉండగా ఆ సమయానికి చాలా చోట్ల ఓటర్లు ఇంకా క్యూలైన్లలో బారులు తీరారు. దీంతో క్యూలైన్‌లో ఉన్న ఓటర్లు అందరూ ఓటు వేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. రాత్రి 9 గంటలైనా పలు కేంద్రాల్లో పోలింగ్ కొనసాగుతోంది. ఆ సమయానికి వచ్చిన సమాచారం మేరకు ఆలూరు నియోజకర్గంలో 76.82 శాతం, ఆదోని నియోజకవర్గంలో 65.34 శాతం, మంత్రాలయం నియోజకవర్గంలో 76 శాతం, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 77 శాతం, పత్తికొండ నియోజకవర్గంలో 79.10 శాతం, కోడుమూరు నియోజకవర్గంలో 65.12 శాతం, కర్నూలు నియోజకవర్గంలో 58.15 శాతం, పాణ్యం నియోజకవర్గంలో 67.02 శాతం పోలింగ్ నమోదైంది. నంద్యాల నియోజకవర్గంలో 68.41 శాతం, ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 71.13 శాతం, బనగానపల్లె నియోజకవర్గంలో 70.83 శాతం, డోన్ నియోజకవర్గంలో 78.84 శాతం, శ్రీశైలం

వార్త 3లో

వసతుల లేమితో అవస్థలు

జిల్లాలోని పలు ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాల్లో వసతుల లేమితో ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. పాణ్యం నియోజకవర్గంలోని వీకర్‌సెక్షన్ కాలనీ, పందిపాడు, కల్లూరు సహకార శాఖ, సెయింట్ క్లారెట్ పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి వసతులు లేకపోవడంతో పోలింగ్ సిబ్బంది, ఏజెంట్లు, ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఫ్యాన్లు లేకపోవడంతో ఉక్కపోతతో అల్లాడారు. ఇరుకు గదుల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడంతో కూర్చోడానికి కూడా సరైన స్థలం లేక, గాలివెలుతురు లేక అవస్థలు పడ్డారు. పురుషులకు, మహిళలకు వేర్వేరు క్యూలైన్లు ఏర్పాటు చేస్తామని అధికారులు చెప్పినా అలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో మహిళలు ఇబ్బందులకు గురయ్యారు. పోలింగ్ నెమ్మదిగా సాగింది. వసతులు లేకపోవడంతో చంటి బిడ్డ తల్లులు, గర్భిణులు అవస్థలు పడ్డారు. కర్నూలు నగరం బుధవారపేట ప్రాథమికోన్నత పాఠశాల 108 పోలింగ్ కేంద్రంలో సాయంత్రం 5.30 గంటల వరకూ 200 మందికిపైగా క్యూలైన్‌లో ఉన్నారు. చంటిబిడ్డల తల్లులకు ఓటు వేయడానికి అవకాశం కల్పించకపోవడంతో వెనుదిరిగిపోయారు.

బేతంచర్లలో వడగండ్ల వర్షం

వార్తలు 3లో

ఓటు వేసి.. మృతి చెందిన వృద్ధుడు

ప్రశాంత వాతావరణంలో పోలింగ్

- జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహణ చేపట్టినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన వెల్లడించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ జరిగిందన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెబ్ కాస్టింగ్ ద్వారా అన్ని నియోజకవర్గాలలోని పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని జిల్లా కలెక్టర్, ఎస్‌పి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె కమాండ్ కంట్రోల్ రూమ్‌లో వెబ్ కాస్టింగ్ ద్వారా అన్ని పోలింగ్ కేంద్రాల బయట ఓటర్లు ఎక్కువ సేపు వేచి ఉండకుండా పోలింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారుల ద్వారా సెక్టార్ ఆఫీసర్లకు, బిఎల్‌ఒల ద్వారా పోలింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారులను ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా పోలింగ్ సమయం

వార్త 3లో

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

ఓటు హక్కు వినియోగించుకున్న డిఐజి విజయ రావు దంపతులు

ఓటు హక్కు వినియోగించుకున్న కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన

ఓటు హక్కు వినియోగించుకున్న ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ఓటు హక్కు వినియోగించుకున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్

శ్రీలక్ష్మి ఇంగ్లీష్ మీడియం స్కూలులో ఓటు వేసి టిజివి కుటుంబం

కర్నూలు నియోజవర్గంలో పోలింగ్ ప్రశాంతం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు రూరల్ మండలంలో సోమవారం నిర్వహించిన ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఆదివారం రాత్రికి పోలింగ్ స్టేషన్ కేంద్రాలకు చేరుకున్న పోలింగ్ సిబ్బంది ఎన్నికల ప్రక్రియను ముందు మాక్ పోలింగును నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండి సాధారణ ఎన్నికల ప్రక్రియను ప్రారంభించారు. వర్షం కురవడంతో వాతావరణం ప్రజలకు అనుకూలించింది. దీనితో ఉదయాన్నే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. ఈ ప్రక్రియలో మధ్యాహ్నం వాతావరణం వేడెక్కినప్పటికీ ఏ మాత్రం లెక్క చేయకుండా మహిళలు వృద్ధులు యువకులు వరుసల్లో నిలబడి ఓపికగా ఓటు వేసేందుకు నిరీక్షించారు. ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బలగాలు ప్రతిష్ట బందోబస్తును నిర్వహించాయి. ఓటర్లు ఓటింగ్ సమయం ముగిసినప్పటికీ క్యూ లైన్ లో నిల్చున్నవారికి ఓటు వేసేందుకు సమయం గడిచినా ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు.

ఓటు హక్కును వినియోగించుకున్న పాణ్యం నియోజకవర్గ అభ్యర్థులు

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

పాణ్యం నియోజకవర్గం నుంచి ఇండియా కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి డి గౌస్ దేశాయ్ కర్నూలు నగరం లోని కడక్ పురా మున్సిపల్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో తన ఓటును కుటుంబ సమేతంగా వినియోగించుకున్నారు. పాణ్యం అసెంబ్లీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న గౌరు చరిత రెడ్డి నంద్యాల చెక్ పోస్ట్ సమీపంలోని సెయింట్‌జోసెఫ్ స్కూల్ లో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. టిడిపి సీనియర్ నాయకులు నందికొట్కూరు ఇన్చార్జి పాణ్యం నియోజకవర్గంలో తన ఓటు హక్కును సెయింట్ జోసెఫ్ స్కూల్లో వినియోగించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జంగిటి లక్ష్మీ నరసింహ యాదవ్ పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ కేంద్రీయ విద్యాలయం నందలి 189 పోలింగ్ బూత్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

వైసిపి గెలుపు తథ్యం: కంగాటి శ్రీదేవి

ప్రజాశక్తి -పత్తికొండ : పత్తికొండ నియోజకవర్గం లోని వైసిపి గెలుపు తథ్యమని పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం సార్వత్రిక ఎన్నికల భాగంగా వెల్దుర్తి మండలం చెరుకులపాడు గ్రామంలో కంగాటి శ్రీదేవి ఓటు హక్కును వినియోగించుకుని మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తమ గెలుపుకు నాంది అని కొనియాడారు. రాబోయే రోజుల్లో సంక్షేమ పథకాలను మెరుగుపరిచి ప్రజలకు అందజేస్తామని అన్నారు.పత్తికొండ నియోజకవర్గ ప్రజలు ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఓటు వేసినట్లు చూపుతున్న ధర్మవరం సుబ్బారెడ్డి

ఓటు హక్కు వినియోగించుకున్న ధర్మవరం సుబ్బారెడ్డి

డోన్ : డోన్ పట్టణంలో నారాయణ స్కూల్‌లోని 91వ పోలింగు బూత్ లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న తెలుగుదేశంపార్టీ కార్యనిర్వహక కార్యదర్శి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి, యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి , తదితరులు..

పాణ్యంలో పోలింగ్ ప్రశాంతం

కల్లూరు అర్బన్ వీకర్ సెక్షన్ కాలనీలో ఉద్రిక్తత

గడివేముల ఓర్వకల్లు మండలాల్లో రాత్రి 9 గంటల వరకు కొనసాగిన పోలింగ్

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

పాణ్యం నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. కల్లూరు అర్బన్ వీకర్ సెక్షన్ కాలనీలో సాయంత్రం టిడిపి వైసిపి నాయకుల మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది.. పోలీసుల జోక్యంతో సద్దుమణిగింది. గడివేముల మండల కేంద్రంతో పాటు బిలకల గూడూరులోని పోలింగ్ బూతులలో ఓటు వేసేందుకు వందల సంఖ్యలో ఓటర్లు బారులుగా నిలుచున్నారు. వీరందరూ ముగింపు సమయంలోపల పోలింగ్ బూత్‌కు రావడంతో పోలింగ్ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. ఓర్వకల్లు మండలం ఉప్పలపాడు గ్రామంలోనూ భారీ వర్షం కురవడంతో చివరి గంట సమయంలో వందల సంఖ్యలో ఓటర్లు పోలింగ్ బూత్‌కు చేరుకున్నారు. ఇక్కడ కూడా పోలింగ్ అధికారులు ఓటర్లకు ఓటు వేసే అవకాశం కల్పించడంతో రాత్రి 9 వరకు కొనసాగింది. పాణ్యం మండలంలో 80శాతం ఓర్వకల్లు మండలంలో 75శాతం ఓటు నమోదు అయింది. కల్లూరు రూరల్ అర్బన్ ఏరియాలో ఓటర్లు ఓటు వేసేందుకు ఉదయం నుంచి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఓటింగ్ యంత్రాలు సాఫీగా నడవడంతో ఓటర్లు ఓటు హక్కును మధ్యాహ్నం రెండు గంటల లోపలనే 50శాతం పైగా వినియోగించుకున్నారు. కల్లూరు అర్బన్ వీకర్ సెక్షన్ కాలనీ 41 వవార్డులో టిడిపి నాయకులు శివ, వైసిపి నాయకులు కాటసాని శివ నర్సింహారెడ్డి మధ్య జడ్‌పి ఉన్నత పాఠశాల ఆవరణలోని పోలింగ్ కేంద్రాల వద్ద వాగ్వివాదం చోటుచేసుకుంది. పదిమంది యువకులు దొంగ ఓట్లు వేసేందుకు ప్రయత్నించారని వారిని అడ్డుకునే ప్రయత్నం టిడిపి నాయకులు చేశారు. దీంతో పోలీసులు జోక్యం చేసుకుని సదరు యువకులను అదుపులోకి తీసుకొని విచారించారు. ఉద్రిక్తత ఏర్పడిన నేపథ్యంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అక్కడికి చేరుకున్నారు. అలాగే టిడిపి సీనియర్ నాయకుడు గౌరు వెంకటరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి, నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి కూడా అక్కడకు చేరుకున్నారు. దీంతో మరింత కొంత సమయం ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాల నాయకులతో మాట్లాడి సమస్య తీవ్రతరం కాకుండా చూశారు. కల్లూరు అర్బన్‌లో దాదాపు ప్రతి పోలింగ్ కేంద్రంలోనూ 60 శాతం పోలింగు దాటింది రూరల్ లో 85 నుంచి 90శాతం వరకు పోలింగ్ నమోదయిందని అధికారులు తెలిపారు.

గొడవ గురించి సిఐతో మాట్లాడుతున్న గౌరుచరిత

కోడుమూరులో ముగిసిన ఎన్నికలు

ప్రజాశక్తి-కర్నూర్ కలెక్టరేట్ : కోడుమూరు నియోజకవర్గంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం నాడు ప్రశాంతంగా జరిగింది. కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని కర్నూలు రూరల్ , గూడూరు, సి.బెలగల్, కోడుమూరు మండలాల్లో గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంత వాతావరణం చోటుచేసుకుంది. అనేక పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటలకే ఓటర్లు బారులు తీరి పోలింగ్ కోసం వేచి ఉన్నారు. అలాగే సాయంత్రం ఐదు గంటల తర్వాత ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల్లో వేచి ఉండడంతో వారందరికీ ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ అధికారులు అవకాశం కల్పించారు. కర్నూలు మండల కేంద్రంలోని పసుపల గ్రామంలో టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. వైసిపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ పసుపుల గ్రామం పరిధిలోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. కోడుమూరు మండలంలోని లద్దగిరి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి మురళీకృష్ణ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇండియా కుటుంబ అభ్యర్థిగా బరిలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మురళీకృష్ణ పలు పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించారు. టిడిపి అభ్యర్థి బొగ్గుల దస్తగిరి తో పాటు ఆ పార్టీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి కూడా పోలింగ్ కేంద్రాల్లో కెళ్ళి పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. వైఎస్ఆర్‌సిపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్ తో కలిసి కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి కోట్ల హర్షవర్ధన్ రెడ్డితో కలిసి పలు పోలింగ్ కేంద్రాల్లో వెళ్లి పోలింగ్ సర్వేన్ని పర్యవేక్షించారు. సి బెళగల్ మండల కేంద్రంలో కొన్ని గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల్లో ఈవీఎంలు మొరాయించడంతో కొంతసేపు అయితే నియోజకవర్గ పరిధిలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు కట్టిదిట్టమైన భద్రత నడుమ పోలింగ్ ప్రక్రియను నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా సహకరించినటువంటి ప్రతి ఒక్కరికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి కర్నూల్ ఆర్డిఓ శేషిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు పోలింగ్ సరళ్ని పక్కాగా నిర్వహించినటువంటి పోలింగ్ సిబ్బంది కూడా ఆయన అభినందనలు తెలియజేశారు

ఓటు వేయాలనే తపన

సొంతూళ్లకు బస్సులు లేక ఇబ్బందులు

బస్టాండ్ లో బస్సుల కోసం పడిగాపులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా భారత పౌరులుగా ఓటు వేసేందుకు తన సొంత ఊర్లకు ప్రయాణమై వెళ్లే ప్రయాణికులకు బస్సులు లేక గంటలకొద్దివేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. కర్నూలు బస్టాండ్ ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. ఎన్నికల్లో భాగంగా ఎన్నికల విధులకు కర్నూలు, నంద్యాల జిల్లాల నుండి ప్రజా రవాణాకు ఆర్‌టిసి బస్సులు 120దాకా కేటాయించారు. దీంతో అరకొర వచ్చిన బస్సులకు కిక్కిరిసి జనం ఎక్కి ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఉంది. ఈ క్రమంలో వృద్ధులు, చిన్న పిల్లల తల్లులు తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు. పల్లెటూర్లకు ఆటోలకు వెళ్లాలంటే వందల రూపాయల్లో ప్రయాణికుల నుండి వసూలు చేస్తున్నారు. ఇదే అదునుగా చేసుకొని ఆటో డ్రైవర్లు సి క్యాంప్ చెక్‌పోస్టు నుండి నంది కొట్కూరుకు వంద రూపాయలు చార్జీ వసూలు చేశారు. విధి లేని పరిస్థితుల్లో ఆటోల్లో ఎక్కితే ఏడు మంది ప్రయాణించాల్సిన ఆటోలో 15 మంది దాకా ఎక్కించారు. కర్నూలు బస్టాండ్‌కు ఏ బస్సు వచ్చినా ప్రయాణికులు సీట్ల కోసం పరుగులు తీశారు. బస్సులు, ఆటోలు లేకపోవడంతో కర్నూలు నగరం రోడ్లన్నీ కర్ఫ్యూను తలపిస్తూ నిర్మానుష్యంగా కనిపించాయి. నగరంలో అక్కడక్కడ మెడికల్ షాపులు తప్ప అన్నీ మూసి ఉంచారు.

ఉదయం 6 గంటల నుండి ఎదురుచూస్తున్న

ఉల్వాల హనుమంతు

ఎమ్మిగనూరులో ఓటు వేసేందుకు పోవాలని ఉదయం 6 గంటల నుండి కర్నూలు బస్టాండ్ లో ఎదురుచూస్తున్న 11 గంటలకు కూడా బస్సు రాలేదని వాపోయాడు.

బస్సులు ఫుల్లుగా పోతున్నాయి

కొమరోలు శాంతకుమారి

ఓటు వేసేందుకు కొణిదేల గ్రామానికి పోవాలని కొమరోలు నుండి కర్నూలు బస్టాండ్ కు ఉదయం 8 గంటలకు వచ్చాను. వచ్చిన బస్సులన్నీ నిండుగా వెళుతున్నాయి నిలిచిపోయేందుకు కూడా స్థలం లేదు. వేరే బస్సు ఏదైనా వస్తే పోవాలని ఎదురు చూస్తున్న.

బస్టాండ్ లో బస్సుల కోసం పరుగులు తీస్తున్న జనం

సొంత ఊర్లో ఓటు వేయడం నా కర్తవ్యం

విశ్రాంతఉపాధ్యాయుడు సిద్ధి రామప్ప దామగట్ల

సొంత ఊరు దామగట్లలో ఓటు ఉంది. తాను గద్వాలలో కూతురు వద్ద ఉంటున్నాను. ఓటు వేసి సొంత ఊరు వారితో ఆప్యాయతతో కలిసి వెళ్లాలని వెళ తున్న.

నా ఓటు నేను వేసుకోవాలి-మౌనిక కల్లూరు.

నాకు వివాహమే కల్లూరు లో ఉంటున్నాను నాకు ఇద్దరు పిల్లలు. నా ఓటు మిడతూరులో ఉన్నది. ఓటు వేయడం కోసం మిడుతూరు వెళుతున్నాను. చిన్న పిల్లలతో బస్సుల్లో ప్రయాణం చేయాలంటే ఈ రద్దీలో భయమేస్తుంది. నా భర్త వస్తానన్నాడు అతని కోసం లేచి చూస్తున్నం

చంటి బిడ్డలతో బస్సులకోసం వేచి ఉన్న మహిళలు

బేతంచర్లలో వడగండ్ల వర్షం

- విద్యుత్ అంతరాయం - ఇబ్బంది పడిన ఓటర్లు
- సమయం ముగిసినా కొనసాగిన ఓటింగ్

ప్రజాశక్తి - బేతంచర్ల

బేతంచెర్ల మండలంలో సోమవారం సాయంత్రం 5 గంటలకు భారీ వడగండ్ల వర్షం కురిసింది. మండలంలోని ఆర్ఎస్ రంగాపురం, బేతంచెర్ల పట్టణంలోని పోలింగ్ బూతులలో ఓటు వేయడానికి వచ్చిన ఓటర్లు వర్షంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మరోపక్క విద్యుత్ అంతరాయం ఏర్పడి ఈవిఎంలు పని చేయకపోవడంతో ఓటింగ్ సాయంత్రం 6 గంటలకు సమయం ముగిసినా ఓటర్లు బారులు తీరి ఉండడంతో అధికారులు ఓటింగ్ ఆవరణలోకి వచ్చిన వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. రాత్రి 8 గంటలయినా ఓటింగ్ కొనసాగింది. ఓటర్లు వర్షపు నీటిలోనే నిలబడి ఓటు హక్కు వినియోగించుకుందుకు నిలబడడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. పోలింగ్ అధికారులు ఓటర్లకు ఎంత సమయం అయినా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు స్థానిక తహశీల్దార్ జీవన్ చంద్రశేఖర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రియతమ్ రెడ్డి తెలిపారు. వర్షం కురుస్తున్నా తమ ఓటు హక్కు వినియోగించుకునే వారిలో వైసిపి, టిడిపి సీనియర్ నాయకులు వరుసలో ఉండడం విశేషం. అలాగే మండలంలోని వెల్దుర్తి దారిలో ఉన్న రైస్ మిల్లుపై ఉన్న రేకులు భారీ ఈదురు గాలల వర్షానికి లేచిపోయాయి. దీంతో మిల్లులో ఉన్న వడ్లు, ధాన్యం, తవుడు, ఇతర సామగ్రి తడిసిపోయాయి. లక్షల్లో నష్టం వాటిల్లినట్లు మిల్లు యజమాని ఆవేదన వ్యక్తం చేశారు.

వడగండ్ల వర్షానికి పడిపోయిన షామియానా

ఓటు వేసేందుకు వర్షపు నీటిలోనే నిలబడిన ఓటర్లు - కురిసిన వడగండ్లు

సమస్యాత్మక కేంద్రాలను సందర్శించిన కర్నూలు రేంజ్ డిఐజి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ పట్టణంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్ విజయరావు, ఎన్నికల ప్రత్యేక పోలీస్ పరిశీలన అధికారి హిమాన్షు శంకర్ త్రివేది, నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి సందర్శించారు. పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల, ఎద్దుల పాపమ్మ ఉన్నత పాఠశాల మొదలగు సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడి బందోబస్తు ఏర్పాట్లను, క్యూలైన్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అల్లర్లు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఓటర్లను క్యూ లైన్లలో పంపించాలని, 100 మీటర్ల పరిధిలో ఎవరు గుంపులుగా ఉండకుండా చూసుకోవాలని, సెల్ ఫోన్లతో ఓటర్లను పోలింగ్ కేంద్రంలోకి అనుమతించరాదని సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అప్రమత్తంగా ఉండి ఎలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని ఎన్నికల అనంతరం ఈవిఎం బాక్సును స్ట్రాంగ్ రూమ్ వద్దకు చేర్చు వరకు బందోబస్తు ఏర్పాటు చేసుకొని అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎస్పి : ఆళ్లగడ్డ నియోజకవర్గంలో సోమవారం జరిగిన ఎన్నికల పోలింగ్ సందర్భంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలైన గోవిందపల్లి, శిరివెళ్ల, ఆళ్లగడ్డ టౌన్‌లోని ఎద్దుల పాపమ్మ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల కేంద్రాలను జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి సందర్శించారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎటువంటి అల్లర్లు జరగకుండా భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు. క్యూ లైన్లలో ఓటర్లను పంపాలని, 100 మీటర్ల పరిధిలో గుంపులుగా ఎవరు ఉండకుండా చూడాలని, ఓటు వేసేందుకు వచ్చిన వారు మినహా ఎవ్వరు ఉండకుండా చూడాలని సూచించారు. 200 మీటర్ల దూరంలో వాహనాలు నిలుపుకోవాలని భద్రత సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రవీంద్ర, ఆర్ముడు రిజర్వు సబ్ ఇన్స్పెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న దృశ్యం

ప్రశాంతంగా పోలింగ్

మొదటి పేజీ తరువాయి.. పూర్తి అయినా కూడా పోలింగ్ కేంద్రాల వద్ద ఎంతమంది ఓటర్లు ఉన్నా వారికి స్లిప్స్ పంపిణీ చేసి అందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. పోలింగ్ పూర్తి అయిన తరువాత ఇవిఎంలను జాగ్రతగా సీల్ చేసి స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో జనరల్ అబ్జర్వర్ జాఫర్, జిల్లా ఎస్పి జి.కృష్ణకాంత్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి పాల్గొన్నారు.

ఓటు వేసి.. మృతి చెందిన వృద్ధుడు

ప్రజాశక్తి - పగిడ్యాల : మండలంలోని బీరవోలు గ్రామంలో మండ్ల నరసింహుడు (70) ఓటు వేసి ఇంటికి వచ్చిన వెంటనే మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాలు.. నడవలేని స్థితిలో ఉన్న నరసింహుడును ఆయన కుటుంబ సభ్యులు ఓటు వేసేందుకు ఆటోలో ఎక్కించుకొని పోలింగ్ బూత్‌కి వెళ్లారు. ఓటు వేసి ఇంటికి తిరిగి రాగానే అస్వస్థతకు గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి, సర్పంచి పెరుమాళ్ళ శేషన్నలు బీరవోలు గ్రామానికి చేరుకొని నరసింహుడు మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

దాచిన చిత్రం

నరసింహుడు మృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

ఓటు హక్కును వినియోగించుకున్న జిల్లా పరిషత్ చైర్మన్

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి తన సొంత గ్రామం నాయినపల్లెలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని ఆయన కోరారు. **కొత్తపల్లి :** కొత్తపల్లి మండలంలో ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. 32 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల ప్రక్రియ పూర్తి అయింది. ఎస్ఐ హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా 45 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. ఎన్నికల ప్రక్రియను వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య పరిశీలించారు. జీ.వీరాపురం గ్రామం జెడ్పిటీసీ సోమల సుధాకర్ రెడ్డి, దుద్యాలలో ఎంపీపీ కుసుమలత, వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, కొక్కెరంచలో వైస్ఎంపిపి సింగారం వెంకటరమణ (రంగ), ఎర్రమఠం నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్దన్ రెడ్డి,లు వారి ఓటుహక్కును వినియోగించుకున్నారు. **శ్రీశైలం ప్రాజెక్టు :** శ్రీశైలం మండలం సున్నిపెంట, లింగాల గట్టు, శ్రీశైలంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయము నుండి ఎండ తీవ్రత తక్కువగా ఉండటం వలన ఓటర్లు ఉదయం ఏడు గంటలకు పోలింగ్ బూతులు వద్ద బారు తీరారు. మండలంలోఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ రమేష్ బాబు ఎస్ఐ గంగాయ్య యాదవ్ పర్యవేక్షించారు.

ఓటు హక్కును వినియోగించుకున్న ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

పోలింగ్ ప్రశాంతం

మొదటి పేజీ తరువాయి.. నియోజకవర్గంలో 72.80 శాతం, నందికొట్కూరు నియోజకవర్గంలో 67.24 శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఇవిఎంల మొరాయింపు

పోలింగ్ ప్రారంభంలోనే పలు ప్రాంతాల్లో ఇవిఎంలు మొరాయించాయి. నంద్యాల జిల్లా బేతంచర్ల హరిజనవాడలోని 275 పోలింగ్ కేంద్రంలో ఇవిఎం మొరాయించడంతో రెండు గంటల పాటు పోలింగ్ నిలిచిపోయింది. డోన్ నుంచి ఇంజనీర్లు వచ్చి రిపేర్ చేయడంతో పోలింగ్ తిరిగి ప్రారంభమైంది. నందికొట్కూరు పట్టణంలోని జిల్లా బాలికోన్నత పాఠశాలలో 64, 66 కేంద్రాల్లో, చాగలమర్రిలోని హస్యం స్కూల్‌లోని 217 బూత్‌లో ఇవిఎంలు మొరాయించాయి. సరిచేయడానికి రెండు గంటల సమయం పట్టింది. శిరివెళ్ల మండల కేంద్రంలో 105ఎ బూతులో ఈవీఎం సరిగా పనిచేయకపోవడంతో గంటసేపు ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. పాములపాడు మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రం 207లో, తంగడంచ గ్రామం 132 పోలింగ్ కేంద్రంలో ఇవిఎం మొరాయించడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. బనగానపల్లె నియోజకవర్గంలో 118 బూతులో, నంద్యాల హరిజన పేటలో బూత్ నంబర్ 187లో, బండి ఆత్మకూరు మండలంలోని పెద్దదేవళాపురం గ్రామంలో 149, 150 బూత్‌ల్లో ఇవిఎంలు మొరాయించాయి. పగిడ్యాల 101 పోలింగ్ బూత్‌లో అర్ధగంట అర్ధగంట పాటు ఈవిఎంలు మొరాయించాయి. గోస్పాడు మండలం జూలపల్లి గ్రామంలోని 253 బూత్‌లో ఇవిఎంలు మొరాయించాయి. కొలిమిగుండ్ల మండలం పెట్నికోట 13 పోలింగ్ బూత్‌లో ఇవిఎంలు మొరాయించడంతో పోలింగ్ గంట ఆలస్యంగా ప్రారంభమైంది.

స్వతంత్ర అభ్యర్థిపై మంత్రి అనుచరుల దాడి

నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం బేతంచర్లలో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పిఎన్ బాబుపై ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన అనుచరులు దాడికి పాల్పడ్డారు. మంత్రి బేతంచర్ల మండలంలో ఉదయం నుంచి 11 గంటల వరకూ పర్యటించారు. ఆయన కారును స్వతంత్ర అభ్యర్థి పిఎన్ బాబు అనుసరించారు. పిఎన్ బాబు కారుతో అనుసరించడంపై మంత్రి అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి కారులో తన సొంత ఇంటికి వెళ్లినప్పుడు పిఎన్ బాబు కూడా బుగ్గన ఇంటి ఆవరణంలోకి ప్రవేశించారు. మంత్రి కారు దిగి ఆయనను ఎందుకు తనను అనుసరిస్తున్నావని ప్రశ్నించారు. పిఎన్ బాబు సరైన సమాధానం చెప్పకుండా డొంకతిరుడుగు సమాధానాలు చెప్పడంతో మంత్రి అనుచరులు పిఎన్ బాబుపై దాడి చేశారు. కారును ధ్వంసం చేశారు. దీంతో బాబు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. పిఎన్ బాబు మీడియాతో మాట్లాడుతూ తనను దుర్భాషలాడిన మంత్రి, మంత్రి అనుచరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

● బేతంచర్లలో రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ వద్ద టిడిపి, వైసిపి నాయకులు ఘర్షణ పడ్డారు. ఓ వైసిపి నాయకుడు పోలింగ్ కేంద్రంలోకి తిరుగుతుండటంతో దాన్ని టిడిపి నాయకులు ప్రశ్నించడంతో ఇరువర్గాల మధ్య వివాదం తలెత్తింది.

● కర్నూలు వీకర్‌సెక్షన్ కాలనీలో దొంగ ఓట్లు వేయడానికి కొందరు ప్రయత్నించడంతో టిడిపి నాయకులు వారిని అడ్డుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో టిడిపి, వైసిపి నాయకుల మధ్య వాగ్వాదం చేటుచేసుకుంది. చివరికి పోలీసులు దొంగ ఓటు వేయడానికి ప్రయత్నించిన ఐదుగురిని స్టేషన్‌కు తరలించారు.

● నంద్యాల దేవనగర్ మసీద్ సెంటర్ బూత్ వద్ద వద్దకు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గోకుల్ కృష్ణారెడ్డి, టిడిపి న్యాయవాది తులసి రెడ్డి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి ఒకేసారి చేరుకున్నారు. అక్కడి నుంచి వెళ్లాలని పోలీసులు సూచించారు. నాయకులు పోలీసులతో, సిఆర్‌పిఎఫ్ బలగాలతో వాగ్వాదానికి దిగారు.

నియోజకవర్గాల వారీగా పోలింగ్ ఇలా (పోలింగ్ కొనసాగుతోంది)..

నియోజకవర్గం	పోలింగ్ శాతం
ఆలూరు	76.82
ఆదోని	65.34
ఎమ్మిగనూరు	77
మంత్రాలయం	76
పత్తికొండ	79.10
కోడుమూరు	65.12
కర్నూలు	58.15
పాణ్యం	67.02
నంద్యాల	68.41
ఆళ్లగడ్డ	71.13
బనగానపల్లె	70.83
డోన్	78.84
శ్రీశైలం	72.80
నందికొట్కూరు	67.24

ఓటు హక్కును వినియోగించుకున్న నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీనివాసులు

ఓటు హక్కును వినియోగించుకున్న నంద్యాల జిల్లా ఎస్పి రఘువీర్ రెడ్డి

ఓటు హక్కును వినియోగించుకున్న కర్నూలు ఎస్పి కృష్ణకాంత్ దంపతులు

ఓటు హక్కును వినియోగించుకున్న కర్నూలు జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య దంపతులు

పోలింగ్ సాగిందిలా...

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

పోలింగ్‌కు ముందు అన్ని పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఉదయం 5.30 గంటల నుంచి అన్ని ప్రాంతాల్లో మాక్ పోలింగ్ నిర్వహించారు. ఇవిఎంలలో కొన్ని ఓట్లు వేసి ఏజెంట్ల సమక్షంలో వాటిని పరిశీలించారు. ఓట్లు సరిగ్గా నమోదవుతున్నాయని సరిచూసుకున్నారు. అనంతరం క్లియర్ బటన్ నొక్కి సీల్ చేశారు.

అనుకూలించిన వాతావరణం..

ఉదయం 6 గంటల నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున బారులుతీరారు. తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోటెత్తారు. ఎన్నికల అధికారులు ఓటరు స్లిప్పులను పరిశీలించి ఓటర్లను ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించారు. జిల్లా వ్యాప్తంగా తెల్లవారుజామున వర్షం కురవడంతో వాతావరణం ఓటర్లకు అనుకూలించింది. దీంతో పోలింగ్ ప్రక్రియ ప్రారంభానికి ముందే ఓటర్లు భారీ ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. పోలింగ్ కేంద్రాల వద్ద 200 మీటర్ల లోపు జనం గుంపులు గుంపులుగా ఉండకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. పోలింగ్ ప్రారంభమయ్యే సమయానికే ఉమ్మడి కర్నూలు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలు ఓటర్లతో కిక్కిరిసి కనిపించాయి. ఆ తరువాత నుంచి పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల సంఖ్య పెరుగుతూ కనిపించింది. పోలింగ్ ప్రారంభంలోనే పలు ప్రాంతాల్లో ఇవిఎంలు మొరాయించడంతో ఓటర్లు గంటల తరబడి క్యూలైన్‌లో వేచి చూడాల్సి వచ్చింది. మధ్యాహ్నం నుంచి ఎండ వేడిమి కనిపించినా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల సంఖ్య తగ్గలేదు. ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా ఓటర్లు క్యూలైన్లలో బారులు తీరారు. పోలింగ్ కేంద్రాల్లో మధ్య మధ్యలో అభ్యర్థులు పోలింగ్ సరళిని పరిశీలించారు. అక్కడక్కడ కొద్ది పాటి ఉద్రిక్త వాతావరణం కనిపించింది. పోలీసులు జోక్యం చేసుకోవడంతో పరిస్థితి చక్కబడింది. సాయంత్రం 6 గంటలకు పోలింగ్ సమయం ముగిసేటప్పటికి ఓటర్లు క్యూలైన్లలో బారులు తీరారు. ఆ సమయానికి క్యూలైన్‌లో ఉన్న వారందిరికీ ఓటు వేసేందుకు పోలింగ్ అధికారులు అవకాశం కల్పించారు.

వర్షపు నీటితో ఇబ్బందులు

ప్రజాశక్తి - ఆదోని

పోలింగ్ కేంద్రంలో వర్షపు నీరు నిలవడంతో ఓటు వేసేందుకు పట్టణంలోని ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. ఆదివారం రాత్రి కురిసిన వర్షంతో పోలింగ్ కేంద్రాల ఆవరణమంతా వర్షపు నీటితో నిలిచిపోయాయి. సోమవారం ఉదయం పోలింగ్ ప్రారంభమైంది. పట్టణంలోని సాయిబాబా నగర్‌లోని అర్ధగిరి బసవన్న గౌడ్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో వర్షపు నీరు నిలవడంతో అక్కడకు వచ్చిన ఓటర్లు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. జీవేశ్వర స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం ఆవరణమంతా వర్షంతో తడిచి ముద్దయింది. ఆవరణమంతా వర్షపు నీరు నిలవడంతో అందులోనే నిలిచి ఓటు వేయాల్సి వచ్చింది. అన్ని ఏర్పాట్లు చేశామని ఎన్నికల అధికారులు చెబుతున్నా కొన్ని కేంద్రాల్లో తాగునీరు, మురుగుదొడ్ల సదుపాయం లేక ఓటర్లు ఇబ్బందులు పడాల్సి వచ్చింది.

జీవేశ్వర హైస్కూల్‌లో వర్షపు నీటిలోనే ఓటర్లు

తగ్గేదేలే..!

- ఓటు వినియోగంలో తగ్గని ప్రజాస్వామ్య స్ఫూర్తి

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

ప్రజాస్వామ్య ఎన్నికల్లో ఓటరు తన స్ఫూర్తిని చాటుకున్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఓటు వేయడంలో ఎక్కడా 'తగ్గేదేలే' లంటూ ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు. కర్నూలు నియోజకవర్గంలో ఓటర్లు కొంతమంది తమ స్ఫూర్తిని ప్రత్యేకంగా చాటుకున్నారు. సోమవారం పండు వృద్ధులు, అనారోగ్య సమస్యలతో బాధపడేవారు, వికలాంగులు, బాలింతలు సైతం గంటల తరబడి పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలో నిలబడి ఓటును వినియోగించుకున్నారు. కింగ్ మార్కెట్ బాలికల ఉన్నత పాఠశాలలో లక్ష్మీదేవమ్మ (87) నడుము వంగిపోయిన స్థితిలోనూ కుటుంబ సభ్యుల సహకారంతో పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటును వినియోగించుకున్నారు. బండి మెట్టకు చెందిన మరో వృద్ధురాలు సరస్వతీ బాయి (85) బండి మిట్ట ప్రాథమిక పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉస్మానియా జూనియర్ కళాశాలలో నరసింహయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్నా ఏమాత్రం లెక్కచేయకుండా వీల్ చైర్‌లో వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. బుధవార పేటకు చెందిన అబ్దుల్ కుద్దూస్‌ను వారం క్రితం ఆటో ఢీకొట్టడంతో ప్రమాదంలో చేయి విరిగింది. ఏమాత్రం లెక్క చేయకుండా ఏ క్యాంపులోని మాంటిస్సోరి హై స్కూల్‌లో పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటును వినియోగించుకున్నారు. బుధవారపేటకు చెందిన ఓ బాలింత చంటి బిడ్డను ఒళ్లో పెట్టుకుని ఓటు వేయడానికి క్యూలైన్‌లో గంటల తరబడి ఓటును వినియోగించుకున్నారు.

ఓటుహక్కు వినియోగించుకున్న వృద్ధురాలు, బాలింత, యువకుడు

సాయి ప్రసాద్ రెడ్డిపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.సాయి ప్రసాద్ రెడ్డిపై రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదయింది. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఓటర్లను ప్రలోభాలు గురి చేసే విధంగా ఓటరు స్లిప్పులపై ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి ఫొటో ముద్రించి ఓటర్లకు పంపిణీ చేశారని ప్రసార మాధ్యమాల్లో ప్రచారం సాగింది. దీనిపై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఓటర్ స్లిప్పులపై ఫిర్యాదు చేశారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన కింద ఆయనపై కేసు నమోదు చేసినట్లు టూ టౌన్ సిఐ గోపి తెలిపారు.

ఓటేసిన ప్రముఖులు

ప్రజాశక్తి-విలేకరులు

పోలింగ్ సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కర్నూలు జిల్లాలో కర్నూలు ఇందిరాగాంధీ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఓటు వేశారు. కర్నూలు సిల్వర్ జూబ్లీ కళాశాలలో డిఐజి సిహెచ్.విజయరావు సతీమణితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కర్నూలు సెయింట్ జోసఫ్ కాలేజీలో ఎస్పీ జి.కృష్ణకాంత్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సిల్వర్ జూబ్లీ కళాశాలలో జెసి నారపురెడ్డి మౌర్య ఆమె భర్తతో కలిసి ఓటు వేశారు. కర్నూలు మార్కెట్‌యార్డులోని 55వ పోలింగ్ కేంద్రంలో సిపిఎం కేంద్ర కమిటీ ఎం.ఎ.గఫూర్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కర్నూలు ఖడక్‌పుర ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల 145వ పోలింగ్ కేంద్రంలో పాణ్యం సిపిఎం అభ్యర్థి డి.గౌస్ దేశాయ్ దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆదోని మల్లికార్జున ఉన్నత పాఠశాలలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఓటు హక్కును వినియోగించుకున్నారు. చిప్పగిరి మండలంలో ఆలూరు కాంగ్రెస్ అభ్యర్థి అరకట్ల నవీన్ కిషోర్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పత్తికొండలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెఇ శ్యాంబాబు ఓటు వేశారు. కర్నూలు మండలం పంచలింగాలలో టిడిపి ఎంపీ అభ్యర్థి బస్తిపాటి నాగరాజు, గణేష్ నగర్‌లో వైసిపి ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జిలానీబాషా, ఎన్‌ఆర్‌పేట శ్రీలక్ష్మి పాఠశాలలో కర్నూలు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి టిజి భరత్, కొత్తపేట సెయింట్ జోసెఫ్ ఉన్నత పాఠశాలలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎఎండి ఇంతియాజ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కర్నూలు సిరాక్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కర్నూలు ఎమ్మెల్యే ఎం.ఎ.హఫీజ్ ఖాన్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. ఆదోనిలో కాంగ్రెస్ అభ్యర్థి రమేష్ యాదవ్ ఓటు వేశారు. చిప్పగిరిలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరూపాక్షి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కోసిగిలో మంత్రాలయం కాంగ్రెస్ అభ్యర్థి మురళీకృష్ణరాజు ఓటు వేశారు. నంద్యాల చెక్‌పోస్ట్ వద్ద ఉన్న పోలింగ్ కేంద్రంలో పాణ్యం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితరెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. కర్నూలు మండలం పసుపులలో కోడుమూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బొగ్గుల దస్తగిరి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నంద్యాల జిల్లాలో నంద్యాల పట్టణం క్రాంతినగర్ ఎపి మోడల్ స్కూల్ పోలింగ్ కేంద్రంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నంద్యాల పట్టణం గాంధీనగర్‌లోని హిందూ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో ఎస్‌పి రఘువీరారెడ్డి ఓటు వేశారు. ముచ్చుమర్రి గ్రామంలో 91వ పోలింగ్ బూత్‌లో టిడిపి నంద్యాల పార్లమెంట్ అభ్యర్థి బైరెడ్డి శబరి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బేతంచెర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పాములపాడు మండలం మద్దూరులో నందికొట్కూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోగూరు ఆర్థర్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నంద్యాల మండలం భీమవరంలో నంద్యాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి, కుటుంబ సభ్యులు ఓటు వేశారు. నంద్యాలలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి దంపతులు, కుటుంబ సభ్యులు, మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. బనగానపల్లె కస్బా ప్రాథమిక పాఠశాలలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి, ఓటు హక్కును వినియోగించుకున్నారు. నంద్యాల టౌన్ మూల్లాన్ పేట పురపాలక బాలికల ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాలలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్‌ఎండి ఫరూక్, కుమారులు ఎన్‌ఎండి పర్వీస్, ఎన్‌ఎండి ఖలీల్ ఓటు వేశారు. రుద్రవరం మండలం ఎర్రగుడిదిన్నెలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి, ఆళ్లగడ్డ కొమ్మంద్రు వీధి పోలింగ్ కేంద్రంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ, ఆళ్లగడ్డ మండలం కోటకందుకూరులో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బరిగొడ్ల హుసేన్ బాషా ఓటు హక్కును వినియోగించుకున్నారు. నందికొట్కూరు హాజ్‌నగర్ ఉర్దూ పాఠశాలలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్, నందికొట్కూరు మండలం అల్లూరులో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య ఓటు వేశారు.

ఓటు హక్కును వినియోగించుకున్న వైసిపి శ్రీశైలం అభ్యర్థి శిల్పా కుటుంబం

ఓటు హక్కును వినియోగించుకున్న టిడిపి శ్రీశైలం అభ్యర్థి బుడ్డా కుటుంబం

ఓటు హక్కును వినియోగించుకున్న టిడిపి బనగానపల్లె అభ్యర్థి బీసీ కుటుంబం

ఓటు హక్కును వినియోగించుకున్న వైసిపి కర్నూలు అభ్యర్థి ఇంతియాజ్ కుటుంబం

వైసిపి మంత్రాలయం అభ్యర్థి బాలనాగిరెడ్డి

ఓటు హక్కును వినియోగించుకున్న వైసిపి నంద్యాల అభ్యర్థి శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి కుటుంబం

ఓటు హక్కును వినియోగించుకున్న వైసిపి పత్తికొండ అభ్యర్థి శ్రీదేవి

కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య. మాజీ ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్

ఓటు హక్కును వినియోగించుకున్న సిపిఎం పాణ్యం అభ్యర్థి గౌస్‌దేశాయ్

టిడిపి పత్తికొండ అభ్యర్థి శ్యాంబాబు

ఓటు హక్కును వినియోగించుకున్న వైసిపి ఆలూరు అభ్యర్థి బి.విరుపాక్షి

ఓటు హక్కును వినియోగించుకున్న టిడిపి ఆళ్లగడ్డ అభ్యర్థి భూమా అఖిలప్రియ

ఓటు హక్కును వినియోగించుకున్న టిడిపి నంద్యాల అభ్యర్థి ఎన్‌ఎమ్‌డి.ఫరూక్

ఓటు హక్కును వినియోగించుకున్న టిడిపి ఎమ్మిగనూరు అభ్యర్థి బీవీ, వైసిపి అభ్యర్థి బుట్టా

ఓటు హక్కును వినియోగించుకున్న కాంగ్రెస్ ఆదోని అభ్యర్థి రమేష్‌యాదవ్, సిపిఎం, సిపిఐ నాయకులు



కాంగ్రెస్ ఆలూరు అభ్యర్థి నవీన్ కిషోర్

టిడిపి ఆలూరు అభ్యర్థి వీరభద్రగౌడ్

కాంగ్రెస్ కర్నూలు అభ్యర్థి జిలానిబాష

టిడిపి కోడుమూరు అభ్యర్థి దస్తగిరి

వైసిపి కోడుమూరు అభ్యర్థి సతీష్

కాంగ్రెస్ మంత్రాలయం అభ్యర్థి మురళీకృష్ణ దొర

టిడిపి మంత్రాలయం అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి

టిడిపి నందికొట్కూరు అభ్యర్థి గిత్త జయసూర్య

వైసిపి నందికొట్కూరు అభ్యర్థి దారా సుధీర్

కాంగ్రెస్ కర్నూలు ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్

కాంగ్రెస్ నంద్యాల ఎంపీ అభ్యర్థి లక్ష్మీ నరసింహా యాదవ్

టిడిపి నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి

కేంద్రాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

పోలింగ్ సరళిని పరిశీలించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె : బనగానపల్లె మండలంలో పోలింగ్ సరళిని వైసిపి అభ్యర్థి, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, టిడిపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డిలు పరిశీలించారు. సోమవారం మండలంలోని యనకుండ్ల, బత్తులూరుపాడు, రామకృష్ణాపురం, పలుకూరు, నందివర్గం, తిమ్మాపురం, జిల్లెల్ల, నందవరం పట్టణంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పరిశీలించారు. మాజీ ఎమ్మెల్యే, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి పసుపల, పెద్దరాజుపాలెం, చిన్న రాజుపాలెం పాతపాడు, మీరాపురం, యాగంటి పల్లె, బనగానపల్లె పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలను పోలింగ్ ఏజెంట్లను ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లలో అధికారులు విఫలం : సిపిఎం

ప్రజాశక్తి - కొత్తపల్లి

పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు సరైన ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారని సిపిఎం మండల కార్యదర్శి ఎం.స్వాములు, సంజీవరాయుడు పేర్కొన్నారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కొత్తపల్లి మండలం సింగరాజు పల్లె ఎంపిపి స్కూల్లో ఇరుకు సందులో ఓటర్లు బారులు తీరి ఒకరినొకరు తోసుకుంటూ ఉదయం నుంచి వృద్ధులు, బాలింతలు, గర్భిణీలు అనేక అవస్థలకు గురయ్యారని అన్నారు. అధికారులు కనీసం బారికేడ్లు కూడా ఏర్పాటు చేయలేదన్నారు. ఇరుకైన సందులో ఓటు వేయడానికి వెళ్లేవారు ఓటు వేసి తిరిగి వస్తున్న వారు ఇబ్బందులకు గురయ్యారని చెప్పారు. దీనికి తోడు ఉదయం ఏడు గంటలకు ప్రారంభం కావాల్సిన పోలింగ్ ఎనిమిదిన్నర గంటలకు కూడా ప్రారంభం కాలేదు. పోలింగ్ అధికారుల అలసత్వం కారణంగా చాలామంది ఓటర్లు వెనక్కి తిరిగిపోయే పరిస్థితి ఏర్పడింది. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

చెదురు ముదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతం

నంద్యాల మండలం కానాలలో బారులు తీరిన ఓటర్లు

ప్రజాశక్తి - విలేకరులు

నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల జిల్లాలో సోమవారం జరిగిన ఎన్నికల పోలింగ్ చెదురు ముదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా జరిగింది. ఉదయం 9 గంటల వరకు పోలింగ్ మందకొడిగా సాగినా ఆ తరువాత ఓ మోస్తరుగా పోలింగ్ ప్రక్రియ సాగింది. నంద్యాలలో కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఈవిఎంలు మొరాయించడంతో దాదాపు అరగంట ఆలస్యంగా ప్రారంభమయింది. మరికొన్ని పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు సరిగా లేక ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నంద్యాల రూరల్ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలకు చంటిపిల్లలతో ఓటు వేయడానికి వచ్చిన మహిళలు, వృద్ధులు కనీసం తాగడానికి నీళ్లు లేక అల్లాడిపోయారు. దొర్నిపాడు మండల కేంద్రంలోని 280 పోలింగ్ కేంద్రం ఇరుకుగా ఉండటం రద్దీ ఏర్పడటంతో ఓటు వేయడానికి వచ్చిన మహిళలు నరకయాతన అనుభవించారు. కనీసం పోలింగ్ కేంద్రాల వరండాలు ఉన్న చోట ఫ్యాన్ సౌకర్యాలు లేకపోవటంతో ఉక్కపోతతో ఓటర్లు అల్లాడిపోయారు. నంద్యాల మండలం కానాల గ్రామంలో వైసిపి, టిడిపి నాయకుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. దేవనగర్ మసీద్ సెంటర్ బూత్ వద్దకు ఒకేసారి చేరుకున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి గోకుల్ కృష్ణారెడ్డి, టిడిపి న్యాయవాది తులసి రెడ్డి, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి, వైసిపి నాయకులు పోలీసులతో, సిఆర్పిఎఫ్ బలగాలతో వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అలాగే నంద్యాలలో ఇండిపెండెంట్ జనరల్ ఏజెంట్ నవీన్‌ను టౌన్ సిఐ వెంకటాచలపతి పోలింగ్ బూత్ నుంచి బయటికి పంపించిన సంఘటన చోటు చేసుకుంది. దీంతో జనరల్ ఏజెంట్‌కు సిఐకి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. రెండు గంటల పాటు జనరల్ ఏజెంట్లను వన్‌టౌన్ సిఐ ఇబ్బంది పెట్టినట్లు సమాచారం. అదే క్రమంలో బూత్ నెంబర్ 77లో మరో పార్టీకి చెందిన ఇద్దరు ఏజెంట్లకు అధికారులు అనుమతి ఇవ్వడంతో ఇదేమిటని ప్రశ్నించిన జనరల్ ఏజెంట్‌ను బూత్ నుంచి సిఐ బయటకు పంపడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. **చాగలమర్రి :** చాగలమర్రి మండలంలో సోమవారం జరిగి ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. **బనగానపల్లె :** బనగానపల్లె నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ రోజు ఎలాంటి ఘర్షణలు జరుగుతాయోనని ఓటర్లు బిక్కుబిక్కుమంటూ ఓట్లు వేసేందుకు వచ్చారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో ఊపిరి పీల్చుకున్నారు. బనగానపల్లె నియోజకవర్గంలో 77 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కామేశ్వరరావు తెలిపారు. **కొలిమిగుండ్ల :** కొలిమిగుండ్ల మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ కేంద్రాల్లోని ఈవీఎంల వద్ద సరియైన వెలుతురు లేకపోవడంతో గుర్తులు సరిగా కనిపించడం లేదని కొందరు పేర్కొన్నారు. **మహానంది :** మహానంది మండలంలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మహిళా ఓటర్లు ఉత్సాహంగా పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు. **ఆళ్లగడ్డ :** ఆళ్లగడ్డ మండలంలోని జి.జంబులదిన్నె, ఓబులంపల్లి మరియు సిరివెళ్ల మండల కేంద్రంలో పోలింగ్ సందర్భంగా స్వల్ప ఘటనలు చోటుచేసుకున్నాయి. ఆళ్లగడ్డ పట్టణంలో ఇరు పార్టీల నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. టిబి రోడ్‌లోని మాజీ మంత్రి, ఆళ్లగడ్డ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ ఇంటి వద్ద వారి వాహనాలను పోలింగ్ సరళి పరిశీలించేందుకు పోలీసులు అనుమతించక పోవడంతో అఖిలప్రియ, భార్గవ్ రామ్, భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిలు డీఎస్పీ షర్ఫుద్దీన్, సీఐ రమేష్ బాబు, పట్టణఎస్సైలు షేక్ నగీన, వెంకటరెడ్డిలతో మాకు ఒక న్యాయం.. అధికార పార్టీకి ఒక న్యాయమా అని ప్రశ్నించారు. అలాగే ఆళ్లగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రం ఎదురుగా టిబి రోడ్డుపై వైకాపా నాయకులు గంగుల సుదర్శన్ రెడ్డి డిఎస్పి, పోలీసు అధికారులతో వాహనాల అనుమతి విషయంలో మాట మాట పెరగగా సహకరించాలని కోరగా సుదర్శన్ రెడ్డి వెనుతిరిగి వెళ్లిపోయారు. ఆళ్లగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాల పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని ఏపీ జలవనరుల శాఖ గౌరవ సలహాదారు గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ఆళ్లగడ్డ వైసిపి అభ్యర్థి గంగుల బ్రిజేంద్రరెడ్డిలు పరిశీలించారు. ఆళ్లగడ్డ సెయింట్ జోసఫ్ స్కూలు పోలింగ్ కేంద్రంను కేంద్ర కాటన్ బోర్డు మాజీ డైరెక్టర్, టిడిపి నాయకులు సిపి శ్రీనివాస్ రెడ్డి (వాసు) పరిశీలించారు. **రుద్రవరం :** రుద్రవరం మండలంలోని పలు గ్రామాలలోని కొన్ని పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంలు మొరాయించడంతో అరగంట పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. రుద్రవరంలో వైసిపి, టిడిపి నాయకుల మధ్య సాయంత్రం స్వల్ప ఘర్షణ జరగడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, టిడిపి నాయకుడు భూమా విఖ్యాత్ రెడ్డి అనుచరులు ఎదురెదురుగా దూషించుకోవడంతో ఒక్కసారిగా ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో సిరివెళ్ల సిఐ చంద్రబాబు ఆధ్వర్యంలో పోలీసులు ఇరువర్గాలకు నచ్చచెప్పడంతో గొడవ సద్దుమణిగింది. **పాణ్యం :** పాణ్యం మండలంలోని అన్ని గ్రామాలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పాణ్యం, నెరవాడ గ్రామాలలో స్వల్ప ఘర్షణలు జరిగాయి. ఆదర్శ పోలింగ్ కేంద్రంలో సరైన వసతులు లేక ఓటర్లు వర్షంలో ఇబ్బంది పడ్డారు. **అవుకు :** అవుకు మండలంలో ఉదయం 7 గంటల నుండి ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరటంతో కిక్కిరిసిపోయాయి. ఉదయం నుండి మండలంలో ఓ మోస్తారు వర్షం పడటంతో వాతావరణం చల్లబడడంతో ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఈ సారి జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గతంలో కంటే అధిక శాతం నమోదు అవుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

బనగానపల్లె : ఓటు వేసేందుకు బారులు తీరిన మహిళలు

ఆళ్లగడ్డ : డీఎస్పీతో వాదిస్తున్న వైసిపి నాయకులు

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి - విలేకరులు

ఆత్మకూరు : శ్రీశైలం అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికల్లో ప్రముఖ రాజకీయ నాయకులు తమ ఓటు హక్కును కుటుంబ సభ్యులతో కలిసి వినియోగించుకున్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డులోని పోలింగ్ కేంద్రంలో మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ఓటు హక్కును ఉపయోగించుకున్నారు. శ్రీశైలం టిడిపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తన సొంత గ్రామం వేల్పనూరులో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరితోపాటు ప్రముఖులు ఓటు హక్కును వినియోగించుకొని ఓటు ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. **బేతంచెర్ల :** రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి తన సొంత గ్రామం బేతంచెర్ల పట్టణంలోనిమండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని సీతారామపురం, శంకరాపురం, బైనపల్లి, ఎంబాయి, రుద్రవరం, పెండేకల్లు, కొలుములపల్లె తదితర గ్రామాలలో జరుగుతున్న పోలింగ్ సరళిని మంత్రి బుగ్గన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోన్ నియోజక వర్గంలోని ప్రతి పౌరుడు ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని కోరారు. **పగిడ్యాల :** మండలంలోని ముచ్చుమర్రి గ్రామంలోని 91వ పోలింగ్ బూత్‌లో టిడిపి నంద్యాల పార్లమెంటు అభ్యర్థి బైరెడ్డి శబరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు. పగిడ్యాలలో జడ్పిటిసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పిటిసి పుల్యాల నాగిరెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని బీరవోలు గ్రామంలో ఎంపిపి పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఓటర్లకు ఎటువంటి వసతులు కల్పించకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగడానికి నీళ్లు కూడా ఏర్పాటు చేయలేదని అధికారులపై మండిపడ్డారు. విలేకరులు పోలింగ్ బూత్ సమీపానికి రాగానే అధికారులు హుటా హుటిన తాగునీటి వసతి ఏర్పాటు చేశారు. మండలంలోని ప్రాతకోట గ్రామంలో 136, 137 పోలింగ్ బూతుల సమీపాన వైసిపి, టిడిపి నాయకులు వాగ్వాదం చేసుకోవడంతో స్వల్ప ఉద్రికత నెలకొంది. **నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు పట్టణంలోని హాజీ నగర్ ఉర్దూ పాఠశాలలో ఓటు హక్కును వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధారా సుధీర్ వినియోగించుకున్నారు. నందికొట్కూరు మండలం అల్లూరు గ్రామంలో 17వ బూత్‌లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇంచార్జ్ మాండ్ర శివానందరెడ్డిలు ఓటు హక్కును వినియోగించు కున్నారు. **బనగానపల్లె :** పట్టణంలోని కస్పా ప్రాథమిక పాఠశాలలో బనగానపల్లె వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఆయన సతీమణి కాటసాని జయమ్మ కుమారుడు కాటసాని ఓబుల్ రెడ్డి, కోడలు కాటసాని మేధా శ్రీ రెడ్డిలు ఓటు వేశారు. అలాగే టిడిపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరారెడ్డి, కుమారుడు బీసీ మనోహర్ రెడ్డి, సోదరులు బీసీ రాజారెడ్డి, బిసి రామనాథరెడ్డి, కుటుంబ సభ్యులు ఓటు వేశారు. **ఆళ్లగడ్డ :** రుద్రవరం మండలంలోని ఎర్రగుడిదిన్నె గ్రామంలో ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి, మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి, రామతీర్థ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, గంగుల సుదర్శన్ రెడ్డి, గంగుల గంగుల ఫణి కృష్ణారెడ్డిలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయ పోలింగ్ కేంద్రంలో మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి తనయుడు గంగుల భరత్ రెడ్డి దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పట్టణంలోని తొమ్మండ్రు వీధిలోని పోలింగ్ కేంద్రంలో టిడిపి అభ్యర్థి భూమా అఖిలప్రియ, సోదరుడు భూమా జగత్ విఖ్యాతరెడ్డిలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలోని ఎస్.లింగందిన్నె గ్రామంలో జనసేన పార్టీ ఆళ్లగడ్డ తాలూకా ఇంచార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి, ఆయన సోదరులు రామచంద్రారెడ్డి సూర్యనారాయణ రెడ్డి, ప్రతాపరెడ్డి, కుటుంబ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. **అవుకు :** ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో విలువైనదని పాణ్యం మాజీ ఎమ్మెల్యే బిజ్జం పార్థసారథి రెడ్డి అన్నారు. సోమవారం అవుకు మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే బిజ్జం పార్థసారథి రెడ్డి సతీమణి ప్రణీతతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎవరి ఓటును వాళ్ళు తప్పకుండా వినియోగించుకోవాలని తెలిపారు. **పాములపాడు :** పాములపాడు మండలంలో మొత్తం 40 పోలింగ్ కేంద్రాలలో సోమవారం ఉదయం ఏడు నుంచి సాయంత్రం 6 వరకు ప్రజలు ఉత్సాహంగా తమ ఓట్లు వినియోగించుకున్నారు.మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి వేంపేట గ్రామంలో తమ ఓటు వేశారు. నందికొట్కూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్థర్ కుటుంబ సభ్యులతో కలిసి మద్దూరు గ్రామంలో ఓటు వేశారు.

ఓటు వేసి సిరా గుర్తును చూపుతున్న మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి

ఓటు వేసి సిరా గుర్తును చూపుతున్న జనసేన ఆళ్లగడ్డ ఇన్‌ఛార్జి ఇరిగెల రాంపుల్లారెడ్డి

ఓటు హక్కును వినియోగించుకున్న నంద్యాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గోకుల్ కృష్ణా రెడ్డి, కుటుంబ సభ్యులు

ఓటు హక్కును వినియోగించు కున్న మాజీ ఎమ్మెల్యే బిజ్జం పార్థసారథి రెడ్డి దంపతులు

ప్రశాంతంగా పోలింగ్

జిల్లావ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగింది. అక్కడక్కడ ఈవిఎంలు మొరాయించడంతో పోలింగ్ ఆలస్యమైంది. పెద్దకడబూరు మండలంలో సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో ఓటర్లు ఇబ్బంది పడ్డారు.

ప్రజాశక్తి - పెద్దకడబూరు

మండలంలో సోమవారం జరిగిన ఎన్నికల్లో 76శాతం పోలింగ్ నమోదయింది. ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు బారులు తీరారు. పోలింగ్ కేంద్రాల వద్ద సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. చిన్నకడబూరులో ఎన్నికల సిబ్బంది భోజనం కోసం పోలింగ్‌ను ఆపి వేయడంతో ఓటర్లు చాలా సేపు బయటే పడిగాపులు కాశారు. నౌలేకల్ పోలింగ్ కేంద్రం వద్ద విద్యుత్ తీగలు తగిలి విద్యుదాఘాతం చోటు చేసుకుంది. అక్కడి అధికారులు అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది. సాయంత్రం 6 గంటల తర్వాత పోలింగ్ కేంద్రాల వద్ద లైన్‌లో ఉన్న ఓటర్లకు ఎన్నికల అధికారులు టోకెన్ ఇచ్చి ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాటు చేశారు. **గోనెగండ్ల** మండలంలోని 68 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసినప్పటికీ పోలింగ్ కేంద్రాల దగ్గర ఉదయం 7 గంటల నుంచి ఓటర్లు బారులు తీరారు. అక్కడక్కడ ఈవిఎంలు మొరాయించడంతో పోలింగ్ ప్రక్రియ స్వల్పంగా నిలిచి ఓటర్లు ఇబ్బంది పడ్డారు. వెంటనే అధికారులు స్పందించి ఈవిఎంలను సరిజేసి పోలింగ్ ప్రక్రియను తిరిగి కొనసాగించారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా సిఐ రామకృష్ణయ్య ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. **మంత్రాలయం** నియోజకవర్గంలోని 237 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం ఓటింగ్ శాతం సుమారు 80 శాతం ఉంటుందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.మురళీ తెలిపారు. మంత్రాలయం, పెద్దకడుబూరు, కోసిగి, కౌతాళం మండలాల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు భారీగా బారులు తీరారు. వృద్ధులు, వికలాంగులు కూడా ఓటు వేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. వృద్ధులు, వికలాంగులు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. **కోసిగి** మండలంలో 62 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయమే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరారు. 55,098 మంది ఓటర్లకు గాను 40,016 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు. సమాచారం అందే సమయానికి గాను 75 శాతం పోలింగ్ నమోదయినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. కొన్నిచోట్ల ఓటర్లు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. మరి కొన్ని చోట్ల తాగడానికి నీరు, నీడ లేక ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. డీఎస్పీ సీతారామయ్య, సిఐ ప్రసాద్, ఎస్ఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. **దేవనకొండ** మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అన్ని గ్రామాల్లో ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియ సాయంత్రం 6 గంటల వరకు సాగింది. కుంకనూర్ గ్రామంలో ఈవిఎంలు మొరాయించడంతో సాయంత్రం 6 గంటలు దాటినప్పటికీ ఓటర్లు క్యూ లైన్‌లో ఉండడంతో వారందరికీ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అధికారులు ఏర్పాటు చేశారు. మండలంలో దాదాపు 70 శాతం మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. సిఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. **కౌతాళం** మండలంలో సార్వత్రిక ఎన్నికలు చల్లటి వాతావరణంలో ప్రశాంతంగా జరిగాయి. సోమవారం తెల్లవారుజామున మండలంలో భారీ వర్షం కురవడంతో వేడిగా ఉన్న వాతావరణం చల్లబడింది. ఓటర్లు కూడా ఓటు హక్కును వినియోగించుకోవడానికి భారీగా తరలివచ్చారు. కుంటనహాలు గ్రామంలో ఒక పోలింగ్ బూత్‌లో ఈవిఎం మొరాయించడంతో పోలింగ్ అరగంట ఆలస్యంగా ప్రారంభమైంది. హాల్వి, చూడి, ఉరుకుంద, గోతులదొడ్డి గ్రామాల్లో రాత్రి 8.30 గంటల వరకు పోలింగ్ కొనసాగింది. అనేక గ్రామాల్లో 80 శాతం ఓటింగ్ నమోదు కావడంతో పోలింగ్ శాతం పెరిగింది. గుడికంబాలి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు సౌకర్యాలు సరిగ్గా లేకపోవడంతో మహిళలు ఇబ్బందులకు గురయ్యారు. వృద్ధులు సైతం ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారు. వైసిపి యువ నాయకులు వై.ప్రదీప్ రెడ్డి, టిడిపి యువ నాయకులు సురేష్ నాయుడు వివిధ గ్రామాల్లో పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరగడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. **ఎమ్మిగనూరు** నియోజకవర్గంలో పోలింగ్ ప్రశాంతంగా సాగింది. సోమవారం సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఓటుహక్కును వినియోగించుకోవడానికి ఓటర్లు బారులు తీరారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి చిరంజీవి మాట్లాడుతూ... సాయంత్రం 7 గంటల సమయానికి 76.77 శాతానికి పైగా పోలింగ్ నమోదయిందని తెలిపారు. రాత్రి వర్షం కురవడంతో పోలింగ్ కేంద్రం వద్ద నీరు నిలవడంతో కమిషనర్ గంగిరెడ్డి యుద్ధ ప్రాతిపదికన నీటిని మళ్లింపజేశారని చెప్పారు. మాక్ పోలింగ్‌లో మాత్రమే ఈవిఎంలు మొరాయించాయని, రెండు చోట్ల ఈవిఎంలు మొరాయించడంతో 10 నిమిషాల సమయంలోనే పని చేశాయని తెలిపారు. 7 గంటల తర్వాత కూడా దాదాపు నియోజకవర్గంలోని 28 కేంద్రాల్లో 3200 మంది ఓటు హక్కును వినియోగించుకోవడానికి నిలబడి ఉన్నట్లు సమాచారం. **ఆలూరు** నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. నియోజకవర్గంలో 2,53,927 మంది ఓటర్లకు గాను దాదాపు 73శాతం మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గ ప్రధాన పార్టీల అభ్యర్థులు వైసిపి అభ్యర్థి బుసినే విరుపాక్షి చిప్పగిరిలో, టిడిపి అభ్యర్థి బి.వీరభద్రగౌడ్ హోళగుంద మండలం చిన్నహ్యాటలో, కాంగ్రెస్ అభ్యర్థి అరకట్ల నవీన్ కిషోర్ చిప్పగిరి మండలం బెల్డోనలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మసాల ఈరన్న తనయుడు, అద్దంకి జూనియర్ సివిల్ జడ్జి మసాల బొజ్జప్ప, ఆయన భార్య ప్రశాంతి, తల్లి మసాల మంగమ్మ ఆలూరులో ఓటుహక్కును విని యోగించుకున్నారు.

మందకోడిగా సాగిన పోలింగ్

ఆదోని : ఆదోని నియోజకవర్గంలో సోమవారం జరిగిన పోలింగ్ ప్రక్రియ మందకొడిగా సాగింది. చదురుమదురు సంఘటన తప్ప ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోలేదని పోలీసులు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల 8 గంటలకు మొదలైంది. సాయి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఈవిఎంలు మొరాయించడంతో కొంత ఆలస్యమైందని అధికారులు తెలిపారు. నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్‌లో మాజీ కౌన్సిలర్ బాలాజీ, వైసిపి నాయకులు రహమాన్ మధ్య మాట మాట పెరిగి ఒకరికొకరు నెట్టుకున్నారు. పోలీసులు అప్రమత్తమై ఇరువురిని చెదరగొట్టడంతో సమస్య సద్దుమణిగింది. శంకర్ నగర్‌లోని పోలింగ్ కేంద్రంలో పోలింగ్ నిదానంగా జరగడం వల్ల ఓటర్లు బారులు తీరారు. ఎగ్జిట్, ఎంట్రెన్స్ ఒకే గేటులో ఉండడం వల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

పట్టణంలోని సాయి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మల్లికార్జున విద్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఓటు హక్కును వినియోగించుకున్నారు. మున్సిపల్ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో జనసేన ఇన్‌ఛార్జీ మల్లప్ప ఓటు వేశారు. మట్కార్ వాడి పోలింగ్ కేంద్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ యాదవ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

గోనెగండ్లలో బారులు తీరిన ఓటర్లు

ఆదోని శంకర్ నగర్‌లో బారులు తీరిన ఓటర్లు

పెద్దకడబూరులో వేచి ఉన్న ఓటర్లు

మంత్రాలయంలో...

కోసిగిలో...

కౌతాళం మండలంలో పర్యవేక్షిస్తున్న ప్రదీప్ రెడ్డి

భారీ మెజారిటీతో గెలుస్తాం

- వైసిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య

ప్రజాశక్తి - గోనెగండ్ల

గతంలో కంటే ఈసారి మరింత భారీ మెజారిటీతో గెలుపొంది, తిరిగి అధికారంలోకి వస్తామని వైసిపి కర్నూలు ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య తెలిపారు. సోమవారం సాయంత్రం గోనెగండ్లలోని 236 ఆదర్శ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ తీరును ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాను ఆరు నియోజకవర్గాల్లో తిరిగి పోలింగ్ తీరును పరిశీలించానని తెలిపారు. అన్నిచోట్లా ఉదయం నుంచే మహిళలు, యువకులు, వృద్ధులు ఓటు ఎక్కడ మిస్సవుతుందో అన్నంత ఆత్రుతతో పోలింగ్‌లో పాల్గొన్నారని చెప్పారు. తమకు గతంలో కంటే తాము ఊహించిన దాని కంటే ఎక్కువగా స్పందన లభించిందని తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో మొత్తం స్థానాలను వైసిపిగా తాము క్లీన్ స్వీప్ చేయబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా కర్నూలు ఎంపీ అభ్యర్థిగా తాను బంపర్ మెజారిటీతో గెలవబోతున్నానని ఆశా భావం వ్యక్తం చేశారు. వైసిపి జిల్లా కార్యదర్శి నాగేష్ నాయుడు, నాయకులు రవికుమార్ నాయుడు, పేట అల్లాబకాష్, ఉమాదానంద రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బివై.రామయ్య

ఈవిఎంల మొరాయింపు

- 7 గంటలైనా బారులు తీరిన ఓటర్లు

ప్రజాశక్తి - ఆస్పరి

ఆస్పరిలోని కారుమంచి, బిణిగేరి గ్రామాల్లో ఈవిఎంలు మొరాయించడంతో సాయంత్రం 6 గంటలయినా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. సోమవారం ఎన్నికల్లో భాగంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కొనేందుకు మహిళలు, యువకులు, వృద్ధులు, వికలాంగులు ఉదయాన్నే పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఓటును వినియోగించుకున్నారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన అభ్యర్థులు

ఆస్పరితో పాటు జోహారపురం, చిన్నహోతూరు, బిల్లేకలు, కారుమంచి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను వైసిపి ఎంపీ అభ్యర్థి బివై.రామయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరుపాక్షి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వీరభద్ర గౌడ్ సందర్శించారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న విరుపాక్షి

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి - మంత్రాలయం

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం మంత్రాలయం నియోజకవర్గంలోని శ్రీరాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులు, వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.బాలనాగిరెడ్డి, టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిఎస్.మురళీ కృష్ణ రాజు, టిటిడి పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి, మంత్రాలయం మండల అధ్యక్షులు వై.గిరిజమ్మ, వైసిపి యువనేత వై.ధరణీధర్ రెడ్డితో పాటు పలువురు సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేశారు. పీఠాధిపతులు స్థానిక సంత మార్కెట్ వద్ద ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఓటు వేశారు. వై.బాలనాగిరెడ్డి తుంగభద్ర గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో తమ ఓటును వేసి, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్.రాఘవేంద్రరెడ్డి మాధవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఓటు వేసి అభివాదం చేశారు. ఇక కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పిఎస్.మురళీ కృష్ణ రాజు కోసిగిలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. టిటిడి పాలకమండలి సభ్యులు వై.సీతారామిరెడ్డి, మండల అధ్యక్షులు వై.గిరిజమ్మ, యువనేత వై.ధరణీధర్‌రెడ్డి రాంపురం గ్రామం లోని ప్రభుత్వ పాఠశా లలో ఓటు వేశారు. వైసిపి మండల అధ్యక్షులు భీమిరెడ్డి తన సతీమణి రాజేశ్వరితో కలిసి 52 బసాపురంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న పీఠాధిపతులు, సీతారామిరెడ్డి, ధరణీరెడ్డి

ఎంపిపి గిరిజమ్మ

తుగ్గలి మండలం మెక్కెళ్ల గ్రామంలో క్యూలైన్‌లో వేచి ఉన్న ఓటర్లు

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

ప్రజాశక్తి-తుగ్గలి

మండలంలో సోమవారం అసెంబ్లీ, పార్లమెంటు సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అన్ని గ్రామాలలో ఉదయం ఏడు గంటల నుండి ప్రారంభమైన ఎన్నికల ప్రక్రియ సాయంత్రం 6 గంటలకు ముగిశాయి ముక్కెళ్ళ గ్రామంలో ఎన్నికల సమయం ఆరు గంటలు దాటినప్పటికీ ఓటర్లు క్యూలైన్‌లో ఉండడంతో వారందరికీ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా అధికారులు చేశారు. మండలంలో దాదాపు దాదాపు 75 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండడంతో అధికారులు అటు రాజకీయ పార్టీ నాయకులు ఊపిరి పీల్చుకున్నారు. తుగ్గలి, జొన్నగిరి, ఎద్దుల దొడ్డి, ముక్కెళ్ళ తదితర గ్రామాలలో పోలింగ్ బూతులను ఆమె పరిశీంచారు. ఎన్నికల సందర్భంగా పత్తికొండ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, తుగ్గలి, జొన్నగిరి ఎస్ఐలు మల్లికార్జున, రామాంజనేయులు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

పత్తికొండలో 79.10 శాతం పోలింగ్

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు...

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ నియోజకవర్గంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం 7 గంటలకే ఓటర్లు ఆయా పోలింగ్ స్టేషన్ల దగ్గర ఓటు వేసేందుకు ఓటర్లు ఉత్సాహం చూపించారు.పత్తికొండ నియోజకవర్గంలో మొత్తం 79.10 శాతం ఓట్లు నమోదు అయినట్లు రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పత్తికొండ డిఎస్‌పి శ్రీనివాస్‌రెడ్డి గట్టి బందోబస్తు నిర్వహించారు.

పోలిక్ కేంద్రాల్లో మౌలిక వసతులు కరువు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కల్లూరు అర్బన్ ప్రాంతంలో ఇండియా వేదిక అభ్యర్థి సిపిఎం జిల్లాకార్యదర్శి డి.గౌస్ దేశాయ్ పర్యటిస్తూ పోలింగ్ సరలిని పరిశీలించారు. పందిపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన ఓ పోలింగ్ కేంద్రంలో చీకటిగా ఉండటం ఫ్యాన్లు ఏర్పాటు చేయకపోవడంతో పోలింగ్ సిబ్బంది తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. కల్లూరు అర్బన్ సొసైటీ కాలనీలోని పోలింగ్ కేంద్రంలో ఫ్యాన్లు లేకపోవడంతో అక్కడి పోలింగ్ సిబ్బంది కూడా ఇక్కట్లకు గురయ్యారు. సిబ్బంది అసౌకర్యానికి గురవుతున్న విషయాన్ని గమనించిన సిపిఎం అభ్యర్థి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో కనీస వసతులు ఉన్నవా లేవా అని తెలుసుకునే పరిస్థితుల్లో అధికారులు లేకపోవడం దురదష్టకరమన్నారు. ఆయా కేంద్రాలలోని పోలింగ్ అధికారులు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయ్యారని తెలిపారు. భవిష్యత్తులో నిర్వహించే ఎన్నికల్లోనైనా పోలింగ్ సిబ్బందికి కేంద్రాలలో తగిన వసతులు సౌకర్యాలు కల్పించేలా చూడాలని ఎన్నికల అధికారులను డిమాండ్ చేశారు.

ఇవిఎం మొరాయించినా గంటన్నరపాటు వేచిఉన్న ఓటర్లు

ఇవిఎం ల మోరాయింపు - ఓటర్లపడిగాపులు

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ మండలంలోని ముడుమాల, సంగాల, తిమ్మందొడ్డి, సి బెళగల్‌లోని రెగ్యులర్ స్కూల్, చింతమాను పల్లి వంటి గ్రామాల్లో ఇవిఎంలు మోరాయించాయి. అక్కడ సమయం ఆరు గంటలు దాటినా కూడా ఓటర్లు ఒక్కో పోలింగ్ కేంద్రంలో సుమారు 200 మందికి పైగా ఓటర్లు పడిగాపులు కాయల్సి వచ్చింది. పోలింగ్ అధికారులు సాంకేతికను పరిశీలించి ఇవిఎంలను మార్పు చేసి పోలింగ్ సజావుగా జరిగేందుకు సన్నాహాలు చేశారు.

పకడ్బందీగా మాక్ పోల్ ప్రక్రియ

జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

పకడ్బందీగా మాక్ పోల్ ప్రక్రియను నిర్వహించి, ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన తెలిపారు. సోమవారం ఉదయం 5.30 గంటలకు కర్నూలు నియోజకవర్గానికి సంబంధించిన స్థానిక కింగ్‌మార్కెట్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని 197,198, 199, 200,201 పోలింగ్ కేంద్రాల్లో, ఉదయం 6.10 గంటలకు పాణ్యం నియోజకవర్గానికి సంబంధించి నగరంలోని కేంద్రీయ విద్యాలయంలోని 197, 195 , 195 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహిస్తున్న మాక్ పోల్ ప్రక్రియను డాక్టర్ జి.సృజన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా అసెంబ్లీ, పార్లమెంట్‌కు సంబంధించి ఉదయం 5.30 గంటలకే ప్రారంభించిన మాక్ పోల్ ప్రక్రియను పర్యవేక్షణ చేస్తూ, మాక్ పోల్ ప్రక్రియను ఏ సమయానికి మొదలు పెట్టారు? మాక్ పోల్ నిర్వహించే సమయంలో మెషీన్‌లలో సమస్యలు ఏమైనా వచ్చాయా?మాక్ పోల్ పూర్తైన అనంతరం మర్చిపోకుండా మాక్ పోల్ క్లియర్ చేసి ఖచ్చితంగా ఉదయం 7 గంటలకే పోలింగ్ ప్రారంభించే విధంగా మెషీన్‌లను సిద్ధంగా పెట్టుకోవాలని సంబంధిత పోలింగ్ కేంద్రాలలో ఉండే పోలింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా మాక్ పోల్ ప్రక్రియను గమనించారుగా ఎటువంటి సమస్యలు ఏమి లేవుగా అని అక్కడే ఉన్న ఏజెంట్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

కర్నూలు నియోజకవర్గంలో మాక్ పోలింగ్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల అధికారి సృజన

అన్ని హంగులతో మోడల్ పోలింగ్ కేంద్రాలు

ఓటరుకు పూలతో స్వాగతం పులుకుతున్న మోడల్ పోలింగ్ సిబ్బంది

8 కేంద్రాల్లో మొత్తం మహిళాసిబ్బందితో పోలింగ్ కేంద్రాలు

రెండు పోలింగ్ కేంద్రాల్లో యువ పోలింగ్ సిబ్బంది

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అన్ని రకాల వసతులను కల్పించారు. మోడల్ పోలింగ్ కేంద్రాల్లో మొత్తం వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ ప్రక్రియను చిత్రీకరించారు. ఈ మోడల్ పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సర్వే కూడా పెద్ద ఎత్తున చోటుచేసుకుంది. ఓటర్లు కూడా మోడల్ పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు వినియోగించుకుని ఎన్నికల సంఘం కల్పించిన సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 28 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ జి.సృజన వెల్లడించారు. జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కర్నూలు -1, పత్తికొండ -5, కోడుమూరు -4, ఎమ్మిగనూరు-3, మంత్రాలయం-4, ఆదోని-1, ఆలూరు-6, పాణ్యం-4 మొత్తం 28 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మహిళా పోలింగ్ సిబ్బందితో మొత్తం 8 పోలిక్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను నిర్వహించారు.

మహిళా సిబ్బందితో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలు

కర్నూలు జిల్లాలో మొత్తం 8 మహిళా పోలింగు కేంద్రాలు ఏర్పాటు చేశారు. కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం - కెవిఆర్.డిగ్రీ కళాశాల, పోలింగ్ స్టేషన్ నెంబర్:33, రూమ్ నెం:14 (వెస్ట్ వింగ్), నరసింహ రెడ్డి నగర్, రైల్వే స్టేషన్ రోడ్, కర్నూలు, 138- పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం- పోలింగ్ స్టేషన్ నెంబర్:88, మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్, 6వ తరగతి బాలికల గది, ఇందిరా గాంధీ కాలనీ, బిసి.కాలనీ, కల్లూరు, 142- పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గం- పోలింగ్ స్టేషన్ నెంబర్.216, గ్రామ పంచాయతీ కార్యాలయం, వెల్దుర్తి గ్రామం,మండలం. 143- కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గం- పోలింగ్ స్టేషన్ నెంబర్ -111, కేశవ రెడ్డి ఇంగ్లీష్ మీడియం స్కూల్, నర్సరీ-ఎ, న్యూ పోస్టల్ కాలనీ, స్టాంటన్ పురం, మామిదాలపాడు, కర్నూలు రూరల్ మండలం, 144- ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజకవర్గం - పోలింగ్ స్టేషన్ నెంబర్ - 174, 1వ తరగతి గది, ఎంపిపి పాఠశాల, బనవాసి ఫార్మ్, ఎమ్మిగనూరు మండలం, 145 - మంత్రాలయం అసెంబ్లీ నియోజకవర్గం - పోలింగ్ స్టేషన్ నెంబర్ - 72, జెడ్పి ఉన్నత పాఠశాల, కొత్త భవనంలోని సిబ్బంది గది, మంత్రాలయం, 146 - ఆదోని అసెంబ్లీ నియోజకవర్గం - పోలింగ్ స్టేషన్ నెంబర్ - 250, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల (తూర్పు విభాగం) ఆదోని, 147 - ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గం - పోలింగ్ స్టేషన్ నెంబర్ - 127, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ఆలూరు మండలం యువ పోలింగ్ సిబ్బంది ఆధ్వర్యంలో నియోజకవర్గాల వారీగా కర్నూలు, ఆదోనిలో 2 ప్రత్యేక పోలింగ్ కేంద్రాల ద్వారా పోలింగ్ ప్రక్రియను నిర్వహించారు. 137-కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం - పోలింగ్ స్టేషన్ నెంబర్: 107, మాంటెస్సోరి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, నర్సరీ బ్లాక్, రూమ్ నంబర్ :-5, ఎ-క్యాంప్, కర్నూలు, 146 - ఆదోని అసెంబ్లీ నియోజకవర్గం -పోలింగ్ స్టేషన్ నెంబర్: 255, సెయింట్ జోసెఫ్ కాన్వెంట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, (1 వ తరగతి గది), ఆదోనిలలో ఏర్పాటు చేశారు.

మోడల్ పోలింగ్ కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు

తగ్గని ప్రజాస్వామ్య స్ఫూర్తి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రజాస్వామ్య ఎన్నికలలో ఓటరు తన స్ఫూర్తిని చాటుకున్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఓటు వేయడంలో ఎక్కడ తగ్గేది లేదంటూ ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారు. కర్నూలు నియోజకవర్గంలో ఓటర్లు కొంతమంది తమస్ఫూర్తిని ప్రత్యేకంగా చాటుకున్నారు. ఈ మేరకు పండు వృద్ధులు అనారోగ్య సమస్యలతో బాధపడేవారు వికలాంగులు బాలింతలు సైతం గంటల తరబడి పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలో నిలబడి తమ ఓటును వినియోగించుకున్నారు. కింగ్ మార్కెట్ బాలికల ఉన్నత పాఠశాలలో లక్ష్మీ దేవమ్మ (87) నడుము వంగిపోయిన స్థితిలోనూ కుటుంబ సభ్యుల సహకారంతో పోలింగ్ స్టేషన్కు వచ్చి తన ఓటును వినియోగించుకున్నారు. బండి మెట్టకు చెందిన మరో వృద్ధురాలు సరస్వతీ భాయి(85) బండి మిట్ట ప్రాథమిక పాఠశాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉస్మానియా జూనియర్ కళాశాలలో నరసింహయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతున్న ఏమాత్రం లెక్కచేయకుండా వీల్‌చైర్‌లో వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. బుధవార పేటకు చెందిన అబ్దుల్ కుదుస్‌ను వారం క్రితం ఆటో ఢీకొట్టడంతో ప్రమాదంలో చేయి విరిగింది. ఏమాత్రం చెక్క చేయకుండా ఏ క్యాంపులోని మాంటిస్సోరి హై స్కూల్లో పోలింగ్ కేంద్రానికి వచ్చి తన ఓటును వినియోగించుకున్నారు. బుధవార్ పేటకు చెందిన ఓ బాలింత ముక్కుపచ్చలారని చంటి బిడ్డను ఒళ్ళో పెట్టుకుని ఓటు వేయడానికి క్యూలైన్లో గంటల తరబడి నిరీక్షించి చివరికి తన ఓటును వినియోగించుకున్నారు. ఈ ఓటర్ల స్ఫూర్తి ఓపిక ఇతర ఓటర్లకు ఆదర్శంగా నిలిచింది.

నడవలేకపోయినా ఓటేసిన వృద్ధురాలు,

చేయి విరిగినా ఓటు వేసిన యువకుడు